● **అన్నదాతల మేలుకే 'భూ భారతి'**

కామేపల్లి: రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొత్తలింగాలలో తహసీల్దార్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: భూ భారతి చట్టంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా నేలకొండపల్లి మండలం ఎంపిక కాగా ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు ఆయా జీపీల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో మండల వ్యాప్తంగా మూడు వేల దరఖాస్తులు అందాయి. ఇందులో దాదాపు 1,100 దరఖాస్తులు సాదాబైనామాలకు చెందినవే ఉన్నాయి.

● **బీజేపీ నేతల నిరసన**

ఖమ్మం మామిళ్లగూడెం: పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ ఖమ్మం వన్‌టౌన్ ప్రధాన కార్యదర్శి ఢీకొండ శ్యామ్ ఆధ్వర్యాన బుధవారం ఖమ్మంలో నిరసన తెలిపారు.

● **చెక్కుల పంపిణీ**

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంరూరల్: మంత్రులు తుమ్మల, పొంగులేటి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం 46వ డివిజన్ పరిధి జూబ్లీపురలో లబ్ధిదారులైన గుడిపూడి మధు, బండ్రు ఐలయ్యలకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ బుధవారం అందించారు. అలాగే ఖమ్మంరూరల్ మండలం కామంచికల్‌లో సీహెచ్.రాములమ్మకు కాంగ్రెస్ నాయకులు పి.రఘు అందించారు.

'పది'లో మెరిసిన విద్యార్థులు

● **రూరల్‌లో 85శాతం ఉత్తీర్ణత..**



పి. వెన్నెల
581 మార్కులు

ఖమ్మంరూరల్: ఎస్సెస్సీ బోర్డు ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు 85శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా ఉన్న 14 పాఠశాలల్లో మొత్తం 461మంది విద్యార్థులు పరీక్ష రాయగా 392 మంది ఉత్తీర్ణత సాధించారు. జలగం నగర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.వెన్నెల 581 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

● **తిరుమలాయపాలెం మండలంలో 92 శాతం..**



కందుల చరణ్
555 మార్కులు

తిరుమలాయపాలెం: మండలంలో మొత్తం 489 మంది పరీక్షలు రాయగా 452 మంది పాసై 92శాతం ఉత్తీర్ణులయ్యారు. తెట్టెలపాడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కందుల చరణ్, సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థి బి.గంగాధర్ 555 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. కొక్కిరేణి, కాకరవాయి పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి.

● **కూసుమంచిలో 91.67 శాతం..**



మండల టాపర్లను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కూసుమంచి: మండల వ్యాప్తంగా 504 మంది విద్యార్థులకు 462 మంది ఉత్తీర్ణులై 91.67 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రాయల శేషగిరి తెలిపారు. నాయకన్‌గూడెం, ఈశ్వరమాధారం, పాలేరు, కూసుమంచి గురుకుల పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి. కూసుమంచిలోని గ్లోబల్-రెయిన్ బో పాఠశాలకు చెందిన వాచేపల్లి భువనశ్రీ 584 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

● **నేలకొండపల్లిలో 92.32 శాతం..**



వి. గ్రేషింత
565 మార్కులు

నేలకొండపల్లి: మండలంలో మొత్తం 456 మంది విద్యార్థులకు గాను 421 మంది పాసై 92.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆరెగూడెం హైస్కూల్ నూరు శాతం ఫలితాలు సాధించింది. సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని వి.గ్రేషింత 565 మార్కులు సాధించగా విద్యాశాఖాధికారి బి.చలపతిరావు అభినందనలు తెలిపారు.

● **కామేపల్లిలో 94.2 శాతం..**

కామేపల్లి: మండలంలో మొత్తం 275 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 259 మంది పాసై 94.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. కామేపల్లి, పొన్నేకల్, బాసిత్‌నగర్ పాఠశాలలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా కామేపల్లి హైస్కూల్ విద్యార్థిని జె.రమ్యశ్రీ 557 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

● **శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ వందశాతం..**

ఖమ్మంక్రైం: పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలను, విద్యార్థులను సీపీ సునీల్‌దత్ అభినందించారు. మొత్తం 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు.

● **రఘునాథపాలెం మండలంలో 87 శాతం..**

రఘునాథపాలెం: మండలంలో మొత్తం 273 మంది పరీక్షలు రాయగా 237 మంది పాసై 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎం.రాములు తెలిపారు. ఇందులో కోయచలక, రఘునాథపాలెం కేజీబీవీ పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన ఎంజేపీటీ బీసీడబ్ల్యూఆర్‌జేసీ దానవాయిగూడెం విద్యార్థిని టి.దుర్గాభవాని 593 మార్కులతో ముందంజలో నిలిచింది.

● **అర్బన్‌లో 85 శాతం..**

ఖమ్మంఅర్బన్: అర్బన్ మండల పరిధిలో మొత్తం 1,052 మంది పరీక్షలు రాయగా 895 మంది పాసై 85 శాతం ఉత్తీర్ణత సాధించినటట్లు ఎంఈఓ శైలజాలక్ష్మి తెలిపారు. ఖాజీపూర్ హైస్కూల్ విద్యార్థిని ఉమామహేశ్వరి 569 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించింది. పుట్టకోట హైస్కూల్ నూరుశాతం ఫలితాలు సాధించింది.

సంక్షిప్తంగా..

● **గంజాయితో యువకుడి అరెస్ట్, 8మందిపై కేసు**

ఖమ్మంఅర్బన్: గంజాయి కలిగి ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు, మరో ఎనిమిది మందిపైనా కేసులు నమోదు చేశారు. సీఐ భానుప్రకాష్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. గొల్లగూడెం వై జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం చేపట్టిన తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన ఖమ్మం అగ్రహారానికి చెందిన బాలసాని నాగేంద్రను అదుపులోకి తీసుకోగా 30 గ్రాముల గంజాయి లభించింది. ఆయనను విచారించగా పలు ప్రాంతాల్లో గంజాయి విక్రయించినట్లు అంగీకరించగా, గంజాయి సేవించిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశాని సీఐ తెలిపారు.

● **ఉరి వేసుకుని ఆత్మహత్య**

కామేపల్లి: మండలంలోని ముచ్చర్లకు చెందిన జక్కుల మధు(25) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు నెలలుగా హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న మంగళవారం సాయంత్రం ఇంటికి వచ్చాడు. బుధవారం ఉదయం కుటుంబీకులు మిర్చి కల్లం వద్దకు వెళ్లిన సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. ఆయన ఆత్మహత్యకు కారణం తెలియకపోగా, మధు తండ్రి బ్రహ్మయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

● **'అంకుర'లో అత్యాధునిక వైద్యసేవలు**



డాక్టర్
చల్లగుల్ల రాకేష్

ఖమ్మంవైద్య విభాగం: ఖమ్మంలోని అంకుర ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామని.. ఇందులో భాగంగా 9ఎం ఫెర్టిలిటీ, చైల్డ్ డెవవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించినట్లు అంకుర సంస్థల డైరెక్టర్ డాక్టర్ చలగుల్ల రాకేష్ తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణలో పేరున్న అంకుర ఆస్పత్రి ఖమ్మం బ్రాంచ్‌లో ఆధునాతన సౌకర్యాలతో సెంటర్‌ను ప్రారంభించడంతో మరింత మెరుగైన సేవలు అందనున్నాయని డెరెక్టర్ రాకేష్ వెల్లడించారు.

● **ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై ఆందోళన**

తిరుమలాయపాలెం: ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయంటూ మండలంలోని బచ్చోడులో గ్రామపంచాయతీ ఎదుట నిరసన తెలపగా మద్దతుగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మద్దతు తెలిపి ఆందోళన చేపట్టారు.

● **వక్ఫ్ సవరణ చట్టంపై నిరసన**

ఖమ్మం మామిళ్లగూడెం: వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ కార్యక్రమాలకు మద్దతుగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ సాధిక్ అలీ ఆధ్వర్యాన ఖమ్మంలో ర్యాలీ నిర్వహించి జెడ్పీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్



PLOT FOR SALE

■ ఖమ్మం, తల్లంపాడులో రాబోయే ఐటి హబ్, త్రిస్టార్ హోటల్, స్కూల్, ఖమ్మం టు HYD హైవే ఫేసింగ్ వెంచర్‌లో DTCP ప్లాట్స్ అమ్మబడును. కాట్రపల్లి నాగరాజ్ సెల్: 93993 42239 [SCA 25003083]



■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459. [SCA 25003066]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.